




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
అక్టోబరు 4, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


# సొంతూరిలో దసరా వేడుకల్లో సీఎం

## కొండారెడ్డిపల్లిలో రేవంత్‌కు ఘనస్వాగతం

## గ్రామస్థులతో కలిసి కాలినడకన జమ్మికి వెళ్లిన ముఖ్యమంత్రి



కొడంగల్ అక్టోబరు 3 : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన స్వగ్రామమైన నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలం కొండారెడ్డిపల్లిలో గురువారం జరిగిన దసరా వేడుకల్లో పాల్గొన్నారు. మధ్యాహ్నం 3:26 గంటలకు గ్రామ శివారులో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌లో సీఎం తన కుటుంబ సభ్యులతో కలసి దిగారు. అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, గ్రామస్థులు, కాంగ్రెస్ నాయకులు పూలవర్షం కురుపిస్తూ గజమాలతో ఘనస్వాగతం పలికారు. అక్కడి నుంచి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక వాహనంలో ప్రజలకు అభివాదం చేస్తూ తమ ఇష్టదైవమైన ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లి దర్శించుకున్నారు. అనంతరం తన నివాసానికి వెళ్లారు. సాయంత్రం 6:8 గంటలకు కోటమైసమ్మ ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి కాలినడకన సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఆయన బంధువులు, గ్రామస్థులు డప్పు చప్పుళ్ల నడుమ గ్రామానికి కొద్ది దూరంలో ఏర్పాటు చేసిన జమ్మి చెట్టు వద్దకు చేరుకుని శమీపూజ చేశారు. ఆ తర్వాత గ్రామ పంచాయతీ సమీపంలో మహిళల బతుకమ్మ కార్యక్రమాన్ని

(మిగతా 2వ పేజీలో)



# ప్రపంచ ఫ్యాక్టరీగా భారత్

**బొమ్మల నుంచి యుద్ధ ట్యాంకుల వరకు మన దగ్గరే తయారీ**

**ఆర్థిక వ్యవస్థలో జైన సముదాయ వాటా అసాధారణం**

**0.5 శాతం ఉన్న జైనుల నుంచి 24 శాతం వాటా వస్తోంది**

**'జిటో కనెక్ట్-2025' 3 రోజుల సదస్సు ప్రారంభోత్సవంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్**

హైదరాబాద్: బొమ్మల నుంచి యుద్ధ ట్యాంకుల వరకు అన్నీ భారత్‌లోనే తయారవుతున్నాయని, మన దేశం ప్రపంచ ఫ్యాక్టరీగా ఎదిగే రోజు ఎంతో దూరంలో లేదని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో శుక్రవారం ప్రారంభమైన 'జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జిటో) కనెక్ట్ 2025'మూడు రోజుల సదస్సును కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో కలిసి రాజ్‌నాథ్‌సింగ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత ఆర్థిక వ్యవస్థలో జైన సముదాయ వాటా అసాధారణమన్నారు. దేశ జనాభాలో జైన సముదాయం కేవలం 0.5 శాతం ఉన్నా, మొత్తం పన్ను సేకరణలో వారి సహకారం 24 శాతంగా ఉందని చెప్పారు. కఠిన శ్రమ, సంపన్నతకు ప్రపంచవ్యాప్తంగా జైన సమాజం గుర్తింపు పొందిందని ప్రశంసించారు. జైన సముదాయ తాత్వికత భారతీయ సంస్కృతిలో లోతుగా పాతుకుపోయి

(మిగతా 2వ పేజీలో)



## రికార్డ్‌స్థాయిలో మద్యం అమ్మకాలు

## బేగం బజార్‌లో భారీ అగ్నిప్రమాదం.. కనిష్క జ్యువెలరీలో మంటలు





## నా స్థానంలో పోటీ చేసేది ఎవరంటే?.. జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు



# నో అంటే నరకమే!

**డెడ్‌లైన్ ఆదివారం సాయంత్రం 6 గంటలు**

**హమాస్‌కు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అల్టిమేటం**

గాజా స్ట్రిప్: గాజాలో శాంతి సాధన కోసం తాను ప్రతిపాదించిన 20 సూత్రాల శాంతి ప్రణాళిక పట్ల హమాస్ మిలిటెంట్లు ఇంకా స్పందించకపోవడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆగ్రహం వ్యక్తంచేశారు. అమెరికా కాలమానం ప్రకారం ఆదివారం సాయంత్రం 6 గంటల్లోగా ఒప్పుకోవాలని అల్టిమేటం విధించారు. లేకపోతే నరకం అంటే ఏమిటో ప్రత్యక్షంగా చూపిస్తామని హమాస్‌ను హెచ్చరించారు. ఈ మేరకు ట్రంప్ శుక్రవారం సోషల్ మీడియాలో పోస్టుచేశారు. ఇజ్రాయెల్–హమాస్ యుద్ధం మొదలై ఈ నెల 7వ తేదీకి రెండేళ్లు పూర్తవుతాయి. ఈ నేపథ్యంలో యుద్ధాన్ని వెంటనే ముగించాలని ట్రంప్

(మిగతా 2వ పేజీలో)

# సర్వేజనా సుఖినోభవంతే.. భారతీయ సంస్కృతి

**అలయ్‌బలయ్ వేడుకల్లో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ**



హైదరాబాద్: భారతీయ సంస్కృతి 'సర్వేజనా సుఖీనోభవంతు'తో ముడిపడి ఉందని గవర్నర్ డా.జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. భారత్‌లో ఒక ప్రాంతం, మరో ప్రాంతం, ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి పండుగలు, ఆచారాల వంటివి మారినా భిన్నత్వంలో ఏకత్వం మాదిరిగా సంస్కృతి, సంప్రదాయాలు కలగలిసి పోయాయన్నారు. శుక్రవారం ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో అలయ్ బలయ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

(మిగతా 2వ పేజీలో)



# 13 పాక్ జెట్లు కూల్చేశాం

**ఇందులో అమెరికా, చైనా తయారీ విమానాలున్నాయి**

**ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్తాన్‌కు చావుదెబ్బ**

**ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్ వెల్లడి**

న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్‌తో ప్రత్యర్థి దేశం పాకిస్తాన్‌కు చావుదెబ్బ తగిలిందని, భారీగా నష్టపోయిందని భారత వైమానిక దళం(ఐఏఎఫ్) ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్ స్పష్టంచేశారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా పాకిస్తాన్‌కు చెందిన 12 నుంచి 13 ఫైటర్ జెట్లు కూల్చివేశామని, ఇందులో అమెరికాలో తయారైన ఎఫ్%–%16 యుద్ధ విమానాలు, చైనాలో తయారైన జేఎఫ్%–%17 యుద్ధ విమానాలు కూడా ఉన్నాయని (మిగతా 2వ పేజీలో)



## సొంతూరిలో దసరా వేడుకల్లో సీఎం

తిలకించారు. అక్కడి నుంచి ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన వేదికలో గ్రామస్థులు, పార్టీ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డిని కలసి పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఆ తర్వాత కొద్దిసేపు సీఎం తన ఇంట్లో విశ్రాంతి తీసుకొని రాత్రి 8:20 గంటలకు ప్రత్యేక వాహనంలో రోడ్డు మార్గాన తన అసెంబ్లీ నియోజకవర్గమైన వికారాబాద్ జిల్లా కొడంగల్‌కు వెళ్లారు. శుక్రవారం ఉదయం నియోజకవర్గంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కొడంగల్‌కు తరలివచ్చారు. అందరికీ అభివాదం చేస్తూ సీఎం ముందుకు కదిలారు. కొడంగల్ పట్టణంలో టీపీసీసీ ప్రతినిధి ఎండీ.యూసుఫ్ నివాసంలో స్థానిక నేతలతో కలిసి భోజనం చేశారు. కాగా, సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్ వెళ్తున్న క్రమంలో పోలీసులు విధించిన ట్రాఫిక్ ఆంక్షలతో జనం నానా ఇబ్బందులు పడ్డారు.

## నా స్థానంలో పోటీ చేసేది ఎవరంటే?.. జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు

సంగారెడ్డి: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడం లేదంటూ దసరా ఉత్సవాల్లో టీపీసీసీ వర్కింగ్ ?ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సంగారెడ్డిలో తన భార్య నిర్మల బరిలో ఉంటారని తెలిపారు. తాను మరో పదేళ్ల తర్వాతే పోటీ చేస్తానంటూ చెప్పుకొచ్చారు. గత ఏడాది దసరా వేడుకల్లో కూడా జగ్గారెడ్డి ఇదే విషయాన్ని బహిరంగంగా వెల్లడించిన సంగతి తెలిసిందే. గత జూన్‌లో కూడా తెలంగాణలో ముఖ్యమంత్రి స్థానంపై ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మూడేళ్లు సీఎంగా రేవంత్ రెడ్డి ఉంటారు.. ఆయన దిగిపోయాక నేను సీఎం కావడానికి ప్రయత్నం చేస్తాను అంటూ కామెంట్స్ చేశారు. బీజేపీ నుంచి సంగారెడ్డి మున్సిపాలిటీకి కౌన్సిలర్‌గా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన జగ్గారెడ్డి.. 2004లో టీఆర్ఎస్(బీఆర్ఎస్)లో చేరి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరి 2009లో ఎమ్మెల్యేగా గెలిచారు. 2014లో లోక్‌సభ ఉప ఎన్నికల కోసం మళ్లీ బీజేపీలో చేరి ఓడిపోయారు. 2015లో తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రస్తుతం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొనసాగుతున్నారు.

## బేగం బజార్‌లో భారీ అగ్నిప్రమాదం.. కనిష్క జ్యువెలరీలో మంటలు

హైదరాబాద్: బేగంబజార్ కనిష్క జ్యువెల్లరీ షాపులో గురువారం భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. మూడు ఫైరింజన్ల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనలో ప్రాణ నష్టం జరిగినదా లేదా అనే విషయంపై ఇంకా అధికారిక సమాచారం అందాల్సి ఉంది.

## నో అంటే నరకమే!

పట్టుదలతో ఉన్నారు. ఇటీవలే 20 శాతం శాంతి ప్రణాళికను తెరపైకి తెచ్చారు. ట్రంప్ ప్లాన్‌ను ఇజ్రాయెల్ అంగీకరించింది. ప్రపంచ దేశాలు సైతం స్వాగతించాయి. హమాస్ మాత్రం ఇంకా స్పందించలేదు. ట్రంప్ ప్రణాళిక తమకు ఆమోదయోగ్యం కాదని, ఇందులో కొన్ని అంశాలు అభ్యంతరకరంగా ఉన్నాయని పరోక్షంగా పేర్కొంది. అభ్యంతకర అంశాలపై చర్చించాల్సి ఉందని మధ్య వర్తులుగా వ్యవహరిస్తున్న ఈజిప్టు, ఖతార్ కూడా చెబుతున్నాయి. గడువులోగా హమాస్ తమతో ఒప్పందానికి రావాల్సిందేనని ట్రంప్ స్పష్టంచేశారు. ఇదే ఆఖరి అవకాశంగా భావించాలన్నారు. ఒప్పందానికి రాకపోతే ఇప్పటిదాకా ఎవరూ చూడని నరకాన్ని హమాస్‌కు చూపిస్తామని ఉద్ఘాటించారు. మిలిటెంట్లపై పూర్తిస్థాయి సైనిక చర్య ప్రారంభమవుతుందన్నారు. ఒక మార్గంలో కాకపోతే.. మరో మార్గంలోనైనా మధ్యప్రాచ్యంలో శాంతిని నెలకొల్పుతామని ట్రంప్ పేర్కొన్నారు. హమాస్‌ను పూర్తిగా అంతం చేస్తామన్న సంకేతాలిచ్చారు.

# ప్రపంచ ఫ్యాక్టరీగా భారత్

ఉందని, దాని చరిత్ర భారతదేశ ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రయాణంలో అమూల్యమైన పాఠమని పేర్కొన్నారు. ఫార్మా, ఏవియేషన్, విద్యా రంగాల్లో జైన సముదాయం ముందంజలో ఉందని తెలిపారు. 'పురాతన తీర్థంకరుల నుంచి ఆధునిక కాల నాయకుల వరకు, జైన సిద్ధాంతం భారతదేశ నైతిక, ధార్మిక ఆకృతిని రూపొందించింది. జైన సముదాయ ముద్ర ప్రతిచోటా

**విలువలతో కూడిన వృద్ధికి చిరునామా: శ్రీధర్‌బాబు**

తెలంగాణ విలువలతో కూడిన వృద్ధికి చిరునామాగా నిలుస్తూ దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా మారిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. పారిశ్రామికాభివృద్ధికి అత్యంత అనుకూలంగా ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను కోరారు. ఒకప్పుడు పారిశ్రామికవేత్తలు ప్రభుత్వాలిచ్చే రాయితీలు, ప్రోత్సాహకాలను చూసే పెట్టుబడులు పెట్టేవారన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఇప్పుడు వారి ఆలోచన తీరు కూడా మారిందని చెప్పారు. జైన సమాజం సేవా స్ఫూర్తిని, తెలంగాణలో ఆవిష్కరణల వాతావరణంతో అనుసంధానిస్తే ప్రపంచం కోరుకుంటున్న నైతిక వృద్ధి నమూనా ఆవిష్కృతం అవుతుందని చెప్పారు.రెండేళ్లకో మారు రొటేషన్ ప్రాతిపదికన జరిగే జిటో సదస్సు ఈసారి హైదరాబాద్‌లో జరుగుతుండగా, ప్రపంచ నలుమూలల నుంచి 50 వేలకుపైగా ప్రతినిధులు హాజరవుతారని నిర్వా హకులు తెలిపారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు, యోగాగురువు రాందేవ్ బాబా, జిటో హైదరాబాద్ చాప్టర్ ప్రతినిధులు రోహిత్ కొఠారి, లలిత్ చోప్రా, విశాల్



అంచాలియా, జిటో కన్వీనర్ బీఎల్ భండారీ, సుశీల్ తదితరులు పాల్గొన్నారు. కాగా జిటో సదస్సుకు వచ్చిన రాజ్‌నాథ్ సింగ్‌కు బేగంపేట విమానాశ్రయంలో స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు, ఎంపీలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

# 13 పాక్ జెట్లు కూల్చేశాం

పేర్కొన్నారు. భారత యుద్ధ విమానాలను పాక్ సైన్యం కూల్చివేసిందంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. అవన్నీ 'మనోహరమైన కథలు' అంటూ కొట్టిపారేశారు. శుక్రవారం ఢిల్లీలో మీడియా సమావేశంలో అమర్‌ప్రీత్ సింగ్ మాట్లాడారు. పాకిస్తాన్ భూభాగంలోకి 300 కిలోమీటర్లకుపైగా చొచ్చుకెళ్లి మరీ దాడి చేశామని, మన వైమానిక దళం ఇప్పటిదాకా సాధించిన వాటిలో ఇది 'లాంగెస్ట్ కిల్' అని పేర్కొన్నారు. దూరంగా ఉన్న శత్రువును దెబ్బకొట్టామని, ఇది ఈ సంవత్సరానికే 'హైలైట్' అని అభివర్ణించారు. ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్తాన్‌కు వాటిల్లిన నష్టంపై భారత వైమానిక దళం అధినేత స్పష్టమైన వివరాలు బయటపెట్టడం ఇదే మొదటిసారి. పాక్ గగనతలంలో కొన్ని, భూభాగంపై మరికొన్ని ఫైటర్‌జెట్లను ధ్వంసం చేశామని పేర్కొన్నారు. వీటిలో ఎఫ్%-%16లు, జేఎఫ్%-%17లతోపాటు ఒక నిఘా విమానం కూడా ఉందని వెల్లడించారు. పాక్ రాడార్ వ్యవస్థలు, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లు, రన్‌వేలు, హ్యాంగర్లపై అత్యంత కచ్చితత్వంలో కూడిన దాడులు చేశామన్నారు. నాలుగు ప్రాంతాల్లో పాక్ రాడార్లు, రెండుచోట్ల కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లు, మూడు హ్యాంగర్లు, రెండు రన్‌వేలు, ఒక సర్ఫేస్ టు ఎయిర్ మిస్సైల్ సిస్టమ్ ధ్వంసమయ్యాయని వివరించారు. మే 10వ తేదీన పాకిస్తాన్‌కు ఊహించని నష్టం జరిగిందన్నారు. దాంతో దిక్కుతోచని పాక్ సైన్యం కాల్పుల విరమణ కోసం భారత్‌ను వేడుకుందని పేర్కొన్నారు. కాల్పులు తక్షణమే ఆపాలంటూ మనల్ని అభ్యర్థించే స్థాయికి పాకిస్తాన్‌ను తీసుకొచ్చామని వ్యాఖ్యానించారు. పాకిస్తాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ కొన్నిరోజుల క్రితం ఐక్యరాజ్యసమితిలో మాట్లాడుతూ... ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్‌కు చెందిన ఏడు యుద్ధ విమానాలు కూల్చివేశామని చెప్పుకొచ్చారు. కానీ, దానిపై ఎలాంటి సాక్ష్యాధారాలను ఆయన బయటపెట్టలేకపోయారు. దీనిపై అమర్‌ప్రీత్ సింగ్ స్పందించారు. 15 భారత యుద్ధ విమానాలు కూల్చామని కూడా పాక్ చెప్పుకోవచ్చని.. వారు అలాగే భావిస్తూ సంతోషపడనివ్వండి అని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. ఆపరేషన్ సిందూర్‌తో



మన వైమానిక దళం సత్తా ఏమిటో ప్రపంచానికి తెలిసొచ్చిందని అమర్‌ప్రీత్ సింగ్ అన్నారు. రక్షణ రంగంలో స్వావలంబన సాధించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. 'సుదర్శన్ చక్ర' పేరిట శత్రుదుర్భేద్యమైన గగనతల రక్షణ వ్యవస్థను రూపొందిస్తున్నామని వెల్లడించారు. 2035 నాటికి ఈ నూతన భద్రతా వ్యవస్థ అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను అధిగమించడానికి ఇప్పటి నుంచే సన్నద్ధమవుతున్నట్లు చెప్పారు. 'సుదర్శన్ చక్ర' కోసం త్రివిధ దళాలు ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించాయని వివరించారు. దీనితో మన దేశంలోని కీలకమైన వ్యవస్థలకు పటిష్టమైన రక్షణ లభిస్తుందన్నారు. మరోసారి భారత్‌వైపు కన్నెత్తి చూస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని పాకిస్తాన్‌ను హెచ్చరించారు.

## లైంగికదాడి కేసులో జైలుశిక్ష రద్దు

హైదరాబాద్, అక్టోబర్ 3 : లైంగికదాడి కేసులో ఓ నిందితుడికి నాంపల్లి కోర్టు విధించిన జైలుశిక్షను హైకోర్టు రద్దు చేసింది. ఓ వ్యక్తి గోప్యంగా చెప్పిన సాక్ష్యానికి ఆధారాలు, అభియోగాలకు సంబంధించి వైద్య నివేదికలు లేవని తేల్చింది. విశ్వసనీయ సాక్ష్యానికి కూడా ఆధారాలు ఉండాలని స్పష్టంచేసింది. హైదరాబాద్‌లోని కిషన్‌బాగ్‌కు చెందిన ఇర్ఫాన్‌ఖాన్‌పై నమోదైన లైంగికదాడి కేసును కొట్టివేసింది. నాంపల్లి కోర్టు విధించిన పదేండ్ల జైలుశిక్ష, రూ.2 వేల జరిమానాను రద్దు చేసింది. తన ప్రియుడు ఇర్ఫాన్‌ఖాన్ ఇంటికి వచ్చి లైంగికదాడికి పాల్పడ్డాడని యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. 2008 నవంబర్‌లో తనపై లైంగికదాడి జరిగిందని 2009లో ఫిర్యాదు చేయడం, ఆలస్యానికి కారణాలు పేర్కొనకపోవడం, ఆధారాలు లేకపోవడాన్ని పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు.. కింది కోర్టు విధించిన శిక్షను రద్దు చేస్తూ తీర్పు చెప్పింది.



# సర్వేజనా సుఖినోభవంతే.. భారతీయ సంస్కృతి

మార్గదర్శకత్వంలో చైర్‌పర్సన్ బండారు విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన 'దసరా సమ్మేళనం'లో గవర్నర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అలయ్ బలయ్‌ని ఈ ఏడాది ప్రత్యేకంగా 'ఆపరేషన్ సింధూర్' వీరులకు శ్రద్ధాంజలి, సైనికుల త్యాగాలను స్మరించే కార్యక్రమంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిష్టుదేవ్‌వర్మ మాట్లాడుతూ అలయ్ బలయ్ వంటి అసాధారణమైన వేడుకల తర్వాత మానవ సంబంధాలు మరింత బలపడతాయని చెప్పారు. జమ్మిచెట్టును పూజించడం ద్వారా పర్యావరణం, ప్రకృతిని ప్రేమించాలనే పురాతన ధర్మాన్ని నేటికీ చాటి చెబుతున్నారన్నారు. మేజర్ జనరల్ అజయ్‌మిశ్రా (సెంట్రల్ ఆఫీసర్ కమాండ్) ప్రసంగిస్తూ 'కేవలం 88 గంటల్లో ముగిసిన ఆపరేషన్ సింధూర్ భారత మిలటరీ చరిత్రలో గొప్ప ఆపరేషన్. ఇది చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గది. పాక్ ప్రేరేపిత ఉగ్రవాద చర్యలకు ఆపరేషన్ సింధూర్ ఒక సమాధానం'అన్నారు. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు 'దేశాన్ని కులం, మతం, ప్రాంతం పేరుతో చీల్చే ప్రయత్నాలు సాగవు. నేపాల్‌లో ఏదో జరిగిందని, భారత్‌లోనూ అలాంటిది జరుగుతుందని ఆశించేవారి ఆశలు నెరవేరవు, భిన్నత్వంలో ఏకత్వమే భారత్ బలం'అన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ 'దేశానికి ఏ సమస్య వచ్చిన అందరం ఏకం కావాలి. అదే నిజమైన అలయ్ బలయ్'అని అన్నారు. కేంద్ర న్యాయ శాఖమంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ ప్రసంగిస్తూ...'మనుషులు ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకుంటే మనస్సులు పరిశుభ్రమవుతాయి. రాజస్తాన్‌లోని బికనీర్ ప్రాంతంలోనూ అలయ్ అంటూ జానపదగీతం ఉంది (పాడి వినిపించారు). జాతీయ సమైక్యతకు ఒక రూపం, చిహ్నంగా అలయ్ బలయ్ నిలుస్తోంది'అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 'తెలంగాణ సాధనకు అందరం ఐక్యంగా పోరాటం చేశాం. బయట కత్తులు దూసుకునే వారు ఇక్కడకు రాగానే అలయ్ బలయ్ చేసుకుంటారు'అని చెప్పారు. సినీనటుడు నాగార్జున మాట్లాడుతూ 'అలయ్ బలయ్'లో సత్కారం చేయించుకోవడం తొలిసారి. చాలా కొత్తగా ఉంది. ఇరవై ఏళ్లుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండడం గొప్పవిషయం'అని చెప్పారు. ప్రముఖ హాస్యనటుడు బ్రహ్మానందం ప్రసంగిస్తూ 'అలయ్ బలయ్ అంటే



హృదయపూర్వకంగా ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకోవడం. ఇది మన పూర్వికుల నుంచి వస్తోంది'అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు, మంత్రులు డి.శ్రీధర్‌బాబు, డా.వివేక్ వెంకటస్వామి, సీపీఐ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డా.కె.నారాయణ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణమాదిగ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు, ఎంపీలు డా.కె.లక్ష్మణ్, ఆర్.కృష్ణయ్య, డీకే.అరుణ, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎం.రఘునందన్‌రావు, అనిల్‌కుమార్ యాదవ్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్యే పాయల్ శంకర్, మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్, ఎమ్మెల్సీలు సి.అంజిరెడ్డి, మల్క కొమురయ్య, టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం, మాజీ ఎంపీలు ఏపీ జితేందర్‌రెడ్డి, వి.హనుమంతరావు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, గాయకులు విమలక్క, మంగ్లీ, వందేమాతరం శ్రీనివాస్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని అలయ్ బలయ్ ఫౌండేషన్ ప్రతినిధులు చింతలరామచంద్రారెడ్డి, డా.శిల్పారెడ్డి నిర్వహించారు.



## రికార్డ్‌స్థాయిలో మద్యం అమ్మకాలు

హైదరాబాద్: తెలంగాణలో మద్యం అమ్మకాలు మరోసారి రికార్డు స్థాయికి చేరాయి. దసరా పండుగ సందర్భంగా రాష్ట్రంలో రికార్డు స్థాయిలో అమ్మకాలు జరిగాయి. ప్రధానంగా సెప్టెంబర్ 30, అక్టోబర్ ఒకటవ తేదీల్లో మద్యం కొనుగోళ్లు భారీగా పెరిగాయి. ఈ రెండు రోజుల్లో దాదాపు రూ.419 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. ఇందులో సెప్టెంబర్ 30వ తేదీన రూ. 333 కోట్ల మద్యాన్ని మందుబాబులు కొనుగోలు చేయగా, అక్టోబర్ 1వ తేదీన రూ. 86 కోట్ల మద్యం సేల్స్ జరిగాయి సాధారణ రోజులతో పోలిస్తే సెప్టెంబర్ 26 నుంచి మద్యం అమ్మకాలు రెట్టింపు అయ్యాయి అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా మద్యం అమ్మకాలతోపాటు మాంసం దుకాణాలు కూడా బంద్ కావడంతో మళ్లీ శుక్రవారం నుంచి మద్యం విక్రయాలు ఊపందుకున్నాయి. ఈ ఒక్కరోజు రూ. 300 కోట్ల మద్యం బిజినెస్ అయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



మిర్యాలగూడ , అక్టోబర్ 3:- (వార్త మిర్రర్) గుర్తు తెలియని మగ వ్యక్తి వయసు సుమారు 48 సంవత్సరాలున్న వ్యక్తి సెప్టెంబర్ 30న మిర్యాలగూడ రాజీవ్ చౌక్ వద్ద కొన్ని రోజులు గా బిక్షాటన చేస్తూ అనారోగ్యం తో అపస్మారక స్థితిలో పడి ఉండగా 108 అంబులెన్స్ లో మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఈ నెల 1న చనిపోయినాడని టూ టౌన్ ఎస్ఐ బి. రాంబాబు అన్నారు. సంబంధిత వ్యక్తులు ఎవరైనా ఉన్నట్లయితేసిఐ మిర్యాలగూడ టూ టౌన్ 8712670150 ఎస్ఐ మిర్యాలగూడ టూ టౌన్ 9966498185లకు ఫోన్ చేయాలన్నారు.

## పిచ్చెక్కిస్తున్న జియో ఎంటర్టైన్ మెంట్ ప్లాన్! ఓటీటీ యాప్స్ అన్నీ ఒకేచోట!




సాధారణంగా మంత్లీ రీఛార్జ్ ప్లాన్స్ లో అన్ లిమిటెడ్ కాల్స్ తో పాటు రోజువారీ డేటా వంటి బెనిఫిట్స్ వస్తుంటాయి. కానీ, జియో తీసుకొచ్చిన కొత్త కంప్లీట్ ప్లాన్ లో సుమారు12 కి పైగా ఓటీటీ యాప్స్ సబ్స్క్రిప్షన్ లభిస్తుంది. ఈ ప్లాన్ వివరాల్లోకి వెళ్తే..ప్రముఖ టెలికాం నెట్వర్క్ కంపెనీ రిలయన్స్ జియో.. ఎప్పటికప్పుడు కొత్త కొత్త రీఛార్జ్ ప్లాన్స్ను అందుబాటులోకి తెస్తుంటుంది. అందులోభాగంగానే ఓ కొత్త ప్లాన్ను ఇంట్రడ్యూస్ చేసింది. అదే రూ. 445 మంత్లీ ప్లాన్. ఇది ఒక కంప్లీట్ ప్లాన్ అని చెప్పుకోవచ్చు. ఎందుకంటే ఈ ప్లాన్తో రీఛార్జ్ చేసుకుంటే కాల్స్తోపాటు, రోమింగ్, డేటా, ఎంటర్టైన్మెంట్ ప్యాక్స్. ఇలా అన్ని ఫీచర్స్ లభిస్తాయి.ప్లాన్ డీటెయిల్స్ఈ ప్రీపెయిడ్ ప్లాన్తో రీఛార్జ్ చేసుకుంటే యూజర్లకు 28 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. ఈ 28 రోజుల్లో కంప్లీట్ ప్రయోజనాలను అందుకోవచ్చు. అన్లిమిటెడ్ కాలింగ్ , అన్లిమిటెడ్ 5జీ నెట్వర్క్తోపాటు రోజుకి 2జీబీ 5జీ డేటాని కూడా అందిస్తుంది. ఒకవేళ మీ ఫోన్ 4జీ అయితే రోజుకు 2జీబీ హై స్పీడ్ డేటా వస్తుంది. ఆ డేటా లిమిట్ ముగిసిన తర్వాత 64కెబీపీఎస్ స్పీడ్ తో అన్లిమిటెడ్ డేటా వస్తుంది. అలాగే ఈ ప్లాన్ లో యూజర్లకు డైలీ 100 ఎస్ఎమ్ఎస్లు వస్తాయి. వీటితోపాటు ఈ ప్లాన్ తో రీఛార్జ్ చేసే యూజర్లకు 12 ఓటీటీ యాప్స్ కి 28 రోజుల ఉచిత యాక్సెస్ అందిస్తుంది. అఈ ప్లాన్ ఆఫర్ చేసే ఓటీటీ యాప్స్ విషయానికి వస్తే.. సోనీ లివ్, జీ5, లయన్ గేట్ ప్లే, డిస్కవరీ ప్లస్, సన్ నెక్ట్స్, కాంచాలాంకా, ప్లానెట్ మరాఠీ, చౌపాల్, ఫ్యాన్ కోడ్, హొయ్ చోయ్, జియో టీవీ వంటి యాప్స్ను యాక్సెస్ చేసే అవకాశం ఉంది. అలాగే జియో సినిమా ప్రీమియం సబ్స్క్రిప్షన్ కూపన్ కూడా లభిస్తుంది.మూడు నెలల ప్లాన్ ఇక దీంతోపాటు జియో మరో మూడు నెలల ప్లాన్ ను కూడా తీసుకొచ్చింది. రూ.899 పెట్టి రీఛార్జ్ చేస్తే.. 90 రోజుల వ్యాలిడిటీ వస్తుంది. రోజుకు 2జీబీ హై-స్పీడ్ డేటాతో పాటు 20జీబీ అదనపు డేటాను కూడా లభిస్తుంది. అంటే మొత్తం డేటా 200జీబీ అవుతుంది. అలాగే ఈ ప్లాన్లో అన్లిమిటెడ్ కాలింగ్, రోజుకు 100 ఎస్ఎంఎస్లు వస్తాయి.పిచ్చెక్కిస్తున్న జియో ఎంటర్టైన్మెంట్ ప్లాన్! ఓటీటీ యాప్స్ అన్నీ ఒకేచోట!సాధారణంగా మంత్లీ రీఛార్జ్ ప్లాన్స్ లో అన్ లిమిటెడ్ కాల్స్ తో పాటు రోజువారీ డేటా వంటి బెనిఫిట్స్ వస్తుంటాయి. కానీ, జియో తీసుకొచ్చిన కొత్త కంప్లీట్ ప్లాన్ లో సుమారు12 కి పైగా ఓటీటీ యాప్స్ సబ్స్క్రిప్షన్ లభిస్తుంది. ఈ ప్లాన్ వివరాల్లోకి వెళ్తే..ప్రముఖ టెలికాం నెట్వర్క్ కంపెనీ రిలయన్స్ జియో.. ఎప్పటికప్పుడు కొత్త కొత్త రీఛార్జ్ ప్లాన్స్ను అందుబాటులోకి తెస్తుంటుంది. అందులోభాగంగానే ఓ కొత్త ప్లాన్ను ఇంట్రడ్యూస్ చేసింది. అదే రూ. 445 మంత్లీ ప్లాన్. ఇది ఒక కంప్లీట్ ప్లాన్ అని చెప్పుకోవచ్చు. ఎందుకంటే ఈ ప్లాన్తో రీఛార్జ్ చేసుకుంటే కాల్స్తోపాటు, రోమింగ్, డేటా, ఎంటర్టైన్మెంట్ ప్యాక్స్. ఇలా అన్ని ఫీచర్స్ లభిస్తాయి.ప్లాన్ డీటెయిల్స్ ఈ ప్రీపెయిడ్ ప్లాన్తో రీఛార్జ్ చేసుకుంటే యూజర్లకు 28 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. ఈ 28 రోజుల్లో కంప్లీట్ ప్రయోజనాలను అందుకోవచ్చు. అన్లిమిటెడ్ కాలింగ్ , అన్లిమిటెడ్ 5జీ నెట్వర్క్తోపాటు రోజుకి 2జీబీ 5జీ డేటాని కూడా అందిస్తుంది. ఒకవేళ మీ ఫోన్ 4జీ అయితే రోజుకు 2జీబీ హై స్పీడ్ డేటా వస్తుంది. ఆ డేటా లిమిట్ ముగిసిన తర్వాత 64కెబీపీఎస్ స్పీడ్ తో అన్లిమిటెడ్ డేటా వస్తుంది. అలాగే ఈ ప్లాన్ లో యూజర్లకు డైలీ 100 ఎస్ఎమ్ఎస్లు వస్తాయి. వీటితోపాటు ఈ ప్లాన్ తో రీఛార్జ్ చేసే యూజర్లకు 12 ఓటీటీ యాప్స్ కి 28 రోజుల ఉచిత యాక్సెస్ అందిస్తుంది. ఈ ప్లాన్ ఆఫర్ చేసే ఓటీటీ యాప్స్ విషయానికి వస్తే.. సోనీ లివ్, జీ5, లయన్ గేట్ ప్లే, డిస్కవరీ ప్లస్, సన్ నెక్ట్స్, కాంచాలాంకా, ప్లానెట్ మరాఠీ, చౌపాల్, ఫ్యాన్ కోడ్, హొయ్ చోయ్, జియో టీవీ వంటి యాప్స్ను యాక్సెస్ చేసే అవకాశం ఉంది. అలాగే జియో సినిమా ప్రీమియం సబ్స్క్రిప్షన్ కూపన్ కూడా లభిస్తుంది.మూడు నెలల ప్లాన్ఇక దీంతోపాటు జియో మరో మూడు నెలల ప్లాన్ ను కూడా తీసుకొచ్చింది. రూ.899 పెట్టి రీఛార్జ్ చేస్తే.. 90 రోజుల వ్యాలిడిటీ వస్తుంది. రోజుకు 2జీబీ హై-స్పీడ్ డేటాతో పాటు 20జీబీ అదనపు డేటాను కూడా లభిస్తుంది. అంటే మొత్తం డేటా 200జీబీ అవుతుంది. అలాగే ఈ ప్లాన్లో అన్లిమిటెడ్ కాలింగ్, రోజుకు 100 ఎస్ఎంఎస్లు వస్తాయి.

## విడుదల చేసిన రూ. 100 కాయిన్ కావాలా? అయితే ఇలా చేయండి!




%=ూా% శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రధాని మోదీ విడుదల చేసిన రూ.100 ప్రత్యేక నాణెం కొనాలనుకుంటున్నారా? సెక్యూరిటీ ప్రింటింగ్ అండ్ మింటింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (%ూ్రావీజ×ూా%) వెబ్సైట్ ద్వారా మాత్రమే అధికారికంగా కొనుగోలు చేయవచ్చు. నకిలీ సైట్లను నమ్మకుండా, %ూ్రావీజ×ూా%లో నమోదు చేసుకొని ఇంటి వద్దకే డెలివరీ పొందండి. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా అక్టోబర్ 1న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక తపాలా బిళ్ళ, ప్రత్యేక రూ.100 నాణెం విడుదల చేశారు. అయితే దేశవ్యాప్తంగా చాలా మంది ఈ ప్రత్యేక నాణెం కొనాలని ఆసక్తి చూపిస్తున్నారు. కానీ ఎక్కడ కొనాలో తెలియదు. కాబట్టి, ఈ నాణెం ఎక్కడ కొనాలో? ఎలా కొనాలో ఇప్పుడు తెలుసుకుందాం. ఒక సంస్థ లేదా వ్యక్తి జ్ఞాపకార్థం నాణేలను భారత ప్రభుత్వ అనుబంధ సంస్థ అయిన సెక్యూరిటీ ప్రింటింగ్ అండ్ మింటింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ జారీ చేస్తుంది.

# వ్యక్తి శీలంతో పాటు జాతీయ శీల నిర్మాణమే సంఘ ధ్యేయం...

### ఖండ సామాజిక సమరసత ప్రముఖ్ ఎద్దండి రాజు...



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 3

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సింగారావుపేట్ శాఖ ఆధ్వర్యంలో శతజయంతి సందర్భంగా శుక్రవారం గ్రామంలో ఘనంగా విజయదశమి ఉత్సవం నిర్వహించారు. ప్రధానవక్తగా ఖండ సామాజిక సమరసత ప్రముఖ్ ఎద్దండి రాజు పాల్గొని మాట్లాడుతూ వ్యక్తి శీలంతో పాటు జాతీయ శీల నిర్మాణమే ధ్యేయంగా ఆర్.ఎస్.ఎస్ పని చేస్తుందని, హిందువులందరు ఐక్యంగా ఉండి పార్టీలకు అతీతంగా సనాతన ధర్మ పరిరక్షణకు పాటుపడాలని అన్నారు. సనాతన ధర్మంతోనే విశ్వకళ్యాణం సాధ్యమవుతుందని, ఆర్.ఎస్.ఎస్ లేకుంటే మనము మన దేశమే లేదని, దేశహితమే ధ్యేయంగా సంఘం పని చేస్తుందని, నిత్య శాఖ ల ద్వారా జాతీయ భావాలు కలిగిన దేశభక్తులను తయారు చేస్తుందని, అటువంటి మహోన్నత జాతీయవాద వ్యక్తుల ద్వారా, దేశభక్తి కలిగిన పరిపాలకుల ద్వారా దేశం అతిపెద్ద మూడవ ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా నిర్మితమౌతుందన్నారు. ముఖ్యంగా కరోనా సమయంలో కార్యకర్తలు ఐసోలేషన్ సెంటర్లు ఏర్పాటు చేసి ఆహారం, మందులు పంపిణీ చేసి వేలాది ప్రాణాలను కాపాడారని గుర్తుచేశారు. వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంఘం పలు రకాల విభాగాలతో సేవా భావంతో ప్రజలలో దాతృత్వాన్ని పెంపొందిస్తోందని అన్నారు. దేశంలో సమాజ పరివర్తన అనేది వ్యక్తి పరివర్తన ద్వారానే సాధ్యమని, ఆ పరివర్తనకు "పంచ పరివర్తన' కీలకమని అన్నారు. స్వదేశీ, పర్యావరణ రక్షణ, కుటుంబ వ్యవస్థ బలోపేతం, సామాజిక సామరసత, పౌర విధుల ఆచరణ ఈ ఐదు అంశాలు సమాజ మార్పుకు పునాది రాళ్లు అవుతాయని చెప్పారు. అసురుల మీద దైవ శక్తి విజయం సాధించిన సందర్భమే విజయదశమి అని, చరిత్రలో ఎప్పుడైతే అధర్మం విస్తరిస్తుందో అప్పుడు మహానుభావులు అవతరిస్తారని, అదే క్రమంలో 1925 లో డాక్టర్ హెడ్గేవార్ ఆర్.ఎస్.ఎస్ స్థాపన చేసి దేశంలో ధర్మ ప్రతిష్టాపనకు నాంది పలికారని వివరించారు. అలాగే ఆర్.ఎస్.ఎస్ స్వయం సేవకులు సమా జాన్ని సంఘటితం చేసి 500 వందల ఏళ్ల పోరాటం తర్వాత అయోధ్యలో భవ్యమైన శ్రీరామ మందిరం నిర్మాణాన్ని సాధ్యంచేశారని, తిరుమల తిరుపతి పరిరక్షణ సమితి ద్వారా మత మార్పిడి ప్రయత్నాలను అడ్డుకున్నారని, కాశ్మీర్లో 370వ ఆర్టికల్ రద్దుకు దోహదం చేశారని ఆయన గుర్తు చేశారు. సేవా, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో ఆర్.ఎస్.ఎస్ ప్రపంచంలోనే అతి పెద్ద స్వచ్ఛంద సంస్థ (ఎన్జీవో)గా నిలిచిందని చెప్పారు. మన పిల్లలకు చిన్నతనం నుండే మనం సాంస్కృతి సాంప్రదాయాలు నేర్పుతూ ఆచరింపజేయించాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఖండ కార్యవాహ్ వేల్పుల స్వామి యాదవ్, పుప్పాల రాజిరెడ్డి, కొడిమ్యాల మల్లేష్, మూడపెల్లి వేణు, గుగ్గిల్ల శివ, బత్తుల మహదేవ్, చెలిమెల రమేష్, ఎడమల మనోజ్, కొలిపాక మురళి, కడార్ల విలోక్, గాజోజి ప్రసాద్, కోరెపు రమేష్, స్వయం సేవకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి నివాళులర్పించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్



మిర్యాలగూడ , అక్టోబర్ 3:-( వార్త మిర్రర్)మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ నివాళులర్పించారు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ కార్యాలయం రాజీవ్ భవన్ లో చిత్రపటానికి, సాగర్ రోడ్డులో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పిస్తూ ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు మాట్లాడుతూ సత్యం, అహింసల మార్గంలో దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించిపెట్టిన బాపుజీ జీవితం, యావత్ మానవాళికి మార్గదర్శకమన్నారు. సత్య మార్గంలో నడుస్తూ ప్రజల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడిపని పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిరుమరి కృష్ణయ్య, మహబూబ్ అలీ, చిలుకూరి బాలు, పొదల శ్రీనివాస్, నూకల వేణుగోపాల్రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, పొదిల వెంకన్న యాదవ్, ఎండి.సలీం, దేశిడి శేఖర్ రెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి, ఎండి.మోయిజ్, షేక్ అబ్దుల్లా, బెజ్జం సాయి, జలందర్ రెడ్డి జి.జానకిరాంరెడ్డి, పి.శరత్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్ మిర్యాలగూడ అసోసియేషన్ అధ్యక్షులు జి.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బి.వెంకటరమణచౌదరి, ఉపాధ్యక్షులు గోళ్ళ రాంశేఖర్, కోశాధికారి గందె రాము, మాజీ ఉపాధ్యక్షులు గంట సంతోష్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా దసరా ఉత్సవాలు

### చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 03

చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్ విచ్చేసి దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీఐ మన్మధ కుమార్ మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో దసరా ఉత్సవాలు ఆర్య సంఘం ఆధ్వర్యంలో జరపడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.రావణ దహనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి ఒకరికొకరు కలుసుకొని అలాగే బలాయి చేసుకుని తమ సంతోషంగా కలుసుకున్నారు. అందర్నీ ఒకచోట కలపడం బాగుందని సిఐ అన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కంశెట్టి చంద్రశేఖర్ గుప్తా,మున్సిపాలిటీ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, ఒడుగు మల్లేష్ గౌడ్,గుజ్జుల సురేందర్ రెడ్డి, మొగుదాల రమేష్ గౌడ్, చౌటుప్పల్ ఎస్ఐలు యాదగిరి, అజయ్ భార్గవ్, ఆర్యవైశ్య సంఘం నాయకులు మంచి కంటి భాస్కర్ గుప్త, సోమవారపు సత్తయ్య గుప్తా,దాచేపల్లి శ్రీనివాస్, నాంపల్లి శ్రీనివాస్, తడకమళ్ళ శ్రీనివాస్,నీలా రమేష్, నాంపల్లి రమేష్,సింగర్ కొండ శీను, సముద్రాల శీను వాస్, తదితరులు పాల్గొన్నారు...

# జగిత్యాల లో సీనియర్ సిటిజేన్స్ దసరా సమ్మేళనం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 3 : తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో దసరా సమ్మేళనం,అలయ్ బలయ్ కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం రోజున అసోసియేషన్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బతుకమ్మ, దసరా క్రీడల్లో విజేతలకు హరి ఆశోక్ కుమార్ బహుమతులు అందజేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.డి. యాకూబ్ 70 వ జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం జమ్మి ఆకులు పంచుకొంటూ హిందూ, ముస్లిం, క్రిస్టియన్ భాయ్, భాయ్ అంటూ ఆలయి బలయ్ తో దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో సర్వమత సోదర, సోదరీ భావం తో అందరం ఒక్కటే అనే సందేశం సీనియర్ సిటీజేన్స్ తరపున తెలుపడానికి రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహారావు సూచనలతో దసరా పండుగ సందర్భంగా అలయి బలయ్ కార్యక్రమం ప్రతి ఏటా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్మల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్,పి.హన్మంత్ రెడ్డి,ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావ్, కే.సత్యనారాయణ,ఎలమిల్ల సత్తయ్య, ఎం.డి. ఇక్బాల్, సయ్యద్ యూసుఫ్, జాఫర్, వజీర్, మానాల కిషన్, దేవేందర్ రావు, నారాయణ, సంజీవ రావు, కరుణ, జలజ, జిల్లా, డివిజన్, మండలాల సీనియర్ సిటిజేన్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గొప్ప మహానేతను కోల్పోయింది..

### వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్,ఆకుల ఇంద్రసేనా రెడ్డి





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 03ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఒక గొప్ప మహా నేతను కోలిపోవడం జరిగింది అని వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్,ఆకుల ఇంద్రసేనా రెడ్డి అన్నారు.అంబులెన్స్ లో హైదరాబాద్ నుండి సూర్యాపేటకు తీసుకు పోతున్న సందర్భంగా ఆయన పార్థివ దేహానికి చౌటుప్పల్ బస్టాండ్ ఆవరణలో అంబులెన్స్ ఆపి పూలమాలవేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఈ గతంలో మైనింగ్ ఓడరేవుల మంత్రిగా, స్వర్గీయ వైఎస్ హయాంలో ఐటీ శాఖ మంత్రి గా బాధ్యత లు నిర్వహించారని, ఉమ్మడి నల్లగొండ జిల్లా, తెలంగాణ లో ఒక గొప్ప నాయకుని టైగర్ దామన్న శకం ముగిసిందనీ ఆయన సేవలు , పోరాటాలు ఇంద్రసేనా రెడ్డి కొనియాడారు,ఈ కార్యక్రమంలో జిల్లా పిషరిస్ సొసైటి అధ్యక్షుడు పాశం సంజయ్ బాబు,మాజీ మార్కెట్ ఛైర్మన్ బడుగు మాణిక్యం, షాది ఖానా చైర్మన్ కరీం,నాయకులు నల్ల నరసింహ,చెరుకు లింగస్వామి,ఎస్.కె జానీ బాబు,పెద్దగొని రమేష్, తూర్పునూరి శ్రీకాంత్,కళ్ళెం దయాకర్ రెడ్డి, మాదని గోపాల్,బోరెం వెంకట్ రెడ్డి,ఉదరి యాదయ్య,గోపనబోయిన మహేష్,భగవంతు రెడ్డి,తదితరులు పాల్గొన్నారు..



# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

ప్రత్యేక ప్రతినిధి అక్టోబర్02( వార్త మిర్రర్) గట్టుప్పల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు జరపడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా చేయడం ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు



## గ్రీన్ గార్డెన్ హెూటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ అక్టోబర్ 03 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణంలోని ముదిగొండ ఎక్స్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన గ్రీన్ గార్డెన్ హెూటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, గ్రీన్ గార్డెన్ హెూటల్ ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు వెదిరె మేఘా రెడ్డి తో కలిసి ప్రారంభించి, హెూటల్ యజమానికి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు వెదిరె మేఘా రెడ్డి, మాజీ ఎంపీపీలు జాని యాదవ్,బిక్కు నాయక్, కాంగ్రెస్ నాయకులు వైయస్ కరుణాకర్, జైరామ్ గురుస్వామి హెూటల్ యజమాన్ కుంభం శ్రీనివాస్ గౌడ్, బొంగు చెన్నకేశవులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## శిల్పారామం లో సారీస్ అఫ్ ఇండియా మేళ సాంస్కృతికార్యక్రమాలు...

మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ లో నీ శిల్పారామం లో సారీస్ అఫ్ ఇండియా మేళ సాంస్కృతి కార్యక్రమాలలో శిల్పారామం మాదాపూర్ లో సారీస్ అఫ్ ఇండియా మేళ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతి కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం సిద్ధేంద్ర కూచిపూడి డాన్స్ ఇన్స్టిట్యూట్ గురువర్యులు శ్రీమతి సుధా స్రవంతి మరియు శ్రీమతి సాయి గౌరీ శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతనో అలరించింది. అంబపరకు, శ్రీ విఘ్నరాజం భజేయం, రామ రామ, మహా గణపతిమ్, కృష్ణం కలయసఖి సుందరం, నటేశ కౌత్వం, శ్రీ చక్ర రాజా, అంబే అంబికే, ఓంకారం సృష్టి సారం, దశావతారాలు, కొలని దోపరికి, ఆపదుద్ధారక స్తోత్రం, భాగ్యదా లక్ష్మి వరమ్మ, శ్రీలలిత శివజ్యోతి, గణపతి తాళం, నమో నమో దుర్గే, శివాష్టకం, మహిషాసురమర్దిని, జగమంతా, మంగళం అంశాలను లిఖిత, లలిత, లికితేష్, నిత్య, ధన్విత, కీర్తన, విజ్ఞత మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.



## కల్వకుర్తి ప్రైవేట్ హాస్పిటల్ వైద్యుల నిర్లక్ష్యం బాలింత మృతి

కల్వకుర్తి, అక్టోబర్ 3 వార్త మిర్రర్ ప్రతినిధి:- ప్రసావం కోసం వెళ్తే ప్రాణం పోయింది.డిండి మండలానికి చెందిన గర్భిణీ స్త్రీ అంజమ్మ(23) మృతి చెందిన దుర్ఘటన కల్వకుర్తి పట్టణంలోని శ్రీ రమ్య హాస్పిటల్ లో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు హాస్పిటల్ వైద్య నిర్లక్ష్యమే ఈ మృతికి కారణమని ఆరోపిస్తున్నారు.మృతురాలి భర్త ఆంజనేయులు పత్రిక విలేకరులతో మాట్లాడుతూ.. భార్య 9 నెలల గర్భంతో ఉండగా రమ్య హాస్పిటల్లో చికిత్స తీసుకుంటోంది. రక్తహీనత ఉందని చెప్పడంతో నాగర్‌కర్నూల్ వెళ్లి రక్తం తెప్పించాం అయితే, డెలివరీ టైమ్ సెప్టెంబర్ 21 కాగా, హాస్పిటల్ వారు డబ్బుల కోసం సెప్టెంబర్ 6న ఆపరేషన్ చేశారు. ఆపరేషన్ తరువాత భార్యకు తీవ్ర రక్తస్రావం కావడంతో ఆరోగ్యం విషమించింది. ఇది డాక్టర్ రమ్య నిర్లక్ష్యం వల్లే జరిగిందని బాధితులు పేర్కొన్నారు. తీవ్ర పరిస్థితిలో హైదరాబాద్‌లోని అగస్త్య హాస్పిటల్ కు తరలించి, అక్కడ 28 లక్షల వరకు ఖర్చు చేసినప్పటికీ ప్రాణాలను రక్షించలేకపోయారు. ఈ ఘటన పై ఆంజనేయులు కుటుంబ సభ్యులు, బంధువులు కల్వకుర్తిలోని శ్రీ రమ్య హాస్పిటల్ ఎదుట ధర్నా చేపట్టి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, తగిన న్యాయం జరగాలని డిమాండ్ చేస్తున్నారు.

# మిర్యాలగూడలో ఘనంగా దసరా ఉత్సవాలు,

### వచ్చే బతుకమ్మ వేడుకలను గిన్నిస్ బుక్ లో వచ్చేలా ఏర్పాటు చేస్తాం

### ఎమ్మెల్యే బిఎల్ఆర్





మిర్యాలగూడ అక్టోబర్ 3:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలో గురువారం దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎన్ ఎస్పీ క్యాంపు రాజీవ్ స్టేడియంలో రాత్రి 10గంటల వరకు జరిగిన కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్) దంపతులు, ఎమ్మెల్సీ కె. శంకర్ నాయక్, ఉత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు యెడవల్లి శ్రీనివాస్ రెడ్డి, రేపాల పురుషోత్తంరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి, బిఆర్ఎస్ యువ నాయకులు నల్లమోతు సిద్దార్థ, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటిరమేష్, మిర్యాలగూడ అధ్యక్షుడు గారు శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ ఎండి.జాని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి, రాష్ట్ర యువ నాయకులు నల్లమోతు సిద్దార్థ, బిజెపి రాష్ట్ర నాయకులు సాదినేని శ్రీనివాస్ రావు ప్రత్యేక శమి పూజలు చేశారు. రావణాసురుడి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మాట్లాడుతూ మిర్యాలగూడలో జరిగే బతుకమ్మ వేడుకలను గిన్నిస్ బుక్ లో వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు. రానున్న బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డి.స్కైలాబ్ నాయక్, కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, జి.నవీన్, దేశిడి శేఖర్ రెడ్డి, ఎండి.జానీ, గుడిపాటి సైదులు బాబు, మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి బి.వెంకటరమణ చౌదరి, కోశాధికారి గందె రాము, మాజీ ఉపాధ్యక్షులు గంటా సంతోష్ రెడ్డి, జలంధర్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు, కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు, ట్రాఫిక్ నిర్వహించారు.

# దేవరకొండ లో ఈ నెల 5న జల్సా ఏ సిరతున్ నబి

### సామూహిక వివాహల కోసం ఏర్పాట్లు పూర్తి





దేవరకొండ అక్టోబర్ 03 వార్త మిర్రర్ :ఈద్గా కమిటీ మరియు మదర్సా మిస్బా ఉల్ ఉలుమ్, ఇస్లాహే ముఆష్ రా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 5న ఆదివారం దేవరకొండ పట్టణంలోని స్థానిక అఖ్సా మస్జిద్ లో జరిగే 35వ జల్సా ఏ సీరతున్ నబీ సభ కు ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయని ఈద్గా కమిటీ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు సయ్యద్ అజీముద్దీన్, మహ్మద్ ఇలియాస్ పటేల్ లు పేర్కొన్నారు. శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో వారు మాట్లాడుతూ ఆదివారం జరగబోయే ఈ యొక్క జల్సా లో సామూహిక వివాహాలు జరుగుతాయని వెల్లడించారు. దాదాపు నగరం నుండి మూడు వేల మంది హాజరయ్యే ఈ జల్సాకు స్థానిక అఖ్సా మస్జిద్ (చిన్న దర్గా ) లో ఏర్పాట్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్, నల్గొండ, వరంగల్ తదితర ప్రాంతాల నుండి ముఖ్య అతిథులుగా... హజ్రత్ మౌలానా మహ్మద్ అబ్దుల్ రహీం బ నయీమ్ సాబ్, హజ్రత్ మౌలానా ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి సాబ్, హాఫిజ్ అబ్దుల్ అజీజ్ సాబ్, హజ్రత్ మౌలానా మహ్మద్ ఉమర్ అబిదీన్ ఖాస్మి సాబ్, హజ్రత్ మౌలానా ఎహ్సానోద్దీన్ సాబ్, హజ్రత్ మౌలానా నిజామోద్దీన్ సాబ్, నాజిమ్ జల్సా హజ్రత్ మౌలానా ఖవి సాబ్. ముఫ్తి జావీద్ హుస్సేన్ ఖాస్మి సాబ్... ప్రత్యేక ఆహ్వానితులుగా శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ హాజరవుతున్నట్లుతెలిపారు. మొహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర ఆయనపై విశ్వసినీయత అదేవిధంగా ప్రపంచశాంతి తదితర అంశాలపై ప్రముఖులు ప్రసంగిస్తారని తెలిపారు. జల్సాలో పాల్గొంటున్న మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి ఒక్కరికి భోజన ఏర్పాట్లు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం పలు జంటలకు సామూహిక వివాహాలు జరుగుతాయని వెల్లడించారు, ఈ యొక్క జల్సా కు సహకరిస్తూ చేయూతనందిస్తున్న ప్రతి ఒక్కరికి కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు.... ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో గౌరవ అధ్యక్షులు మహ్మద్ షబ్బీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు మహ్మద్ సాలర్ ఖదీర్, మహ్మద్ షబ్బీర్, ఖాజా మైనొద్దీన్, సభ్యులు మహ్మద్ సలీం, సయ్యద్ దస్తగిర్, జామిన్ అలీ, ఎస్ కె బురాన్, మహ్మద్ షకీల్, యండి ముజీబ్, జాఫర్ ఖాన్, యండి అఫ్రోజ్, సయ్యద్ అజీజ్, ఎస్ కె ఇల్యాస్ బాబా, ఎస్ కె అజ్మత్, హమీద్, యండి నజీర్, ఖైసర్, ఇస్మాయిల్, షఫీఉల్లా, మంజూర్, ఖాలేఖ్, జాకీర్, ఖాజా, బారి పాల్గొన్నారు.



## నాదర్ గుల్ లో వెల్ నెస్ సెంటర్ ఏర్పాటు

### -జీవనశైలి, ఆహారపు అలవాట్లపై అవగాహన ముఖ్యం

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 03 : పిల్లల శరీరక మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంత ముఖ్యమో... పెద్దల ఆరోగ్యానికి సమతుల ఆహారం అంతే ముఖ్యమని వెల్ నెస్ సెంటర్ నిర్వాహకురాలు మాధవి పరమేశ్ అన్నారు.గురువారం నాదర్ గుల్ శాంతినగర్ కాలనీలో వెల్ నెస్ సెంటర్ ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వయసు రీత్యా వచ్చే మార్పులను గమనించి.. ఆహారం, అలవాట్లలో మార్పులు చేసుకోవాలని సూచించారు.ఉదయం వ్యాయామం - నడక ఎంతో ముఖ్యమో... ఆహారపు అలవాట్లపై అంతే అవగాహన అవసరం అన్నారు.ఉబకాయంతో పాటు చిన్నారుల్లో అనేక ఆరోగ్య లోపాలకు విటమిన్స్, మినరల్స్, ఫైబర్ కాంప్లెక్స్ కారణమన్నారు. ఈకార్యక్రమంలో పలు న్యూట్రీషన్ క్లబ్, వెల్ నెస్ నిర్వాహకులు పాల్గొన్నారు.



## రవికుమార్ యాదవ్ కు దసరా శుభాకాంక్షలు తెలిపిన నాయకులు...

మియాపూర్ వార్త మిర్రర్ : విజయదశమి పర్వదినం సందర్భంగా మియాపూర్ డివిజన్ బిజెపి నాయకులు డివిజన్ అద్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ గుండె గణేష్ ముదిరాజ్, బిజెపి నాయకులు శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంటెస్టేడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ను ఆయన నివాసం లో కలసి శుభాకాంక్షలు తెలిపారు.



## గ్రీన్ రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

దేవరకొండ అక్టోబర్ 03 వార్త మిర్రర్ ::దేవరకొండ పట్టణంలోని ముదిగొండ ఎక్స్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రీన్ రెస్టారెంట్,లాడ్జిని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రీన్ రెస్టారెంట్,లాడ్జి యజమానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... నాణ్యమైన ఆహారం అందించాలని కోరారు. ప్రతి ఒక్కరూ స్వయం శక్తితో ఎదగాలని అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారిని గ్రీన్ రెస్టారెంట్, లాడ్జి యజమాన్యం సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతపల్లి సుభాష్, యువజన విభాగం కొండమల్లెపల్లి మండల అధ్యక్షుడు రమావత్ తులసిరామ్, శ్రీనివాస్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.





## న్యూ లైఫ్ హాస్పటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ అక్టోబర్ 03 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలోని సబ్ జైల్ ఎదురుగా ఏర్పాటు చేసిన న్యూ లైఫ్ మదర్ అండ్ చిల్డ్రన్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, న్యూ లైఫ్ హాస్పిటల్ ను ప్రారంభించి,హాస్పిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కో కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, హాస్పిటల్ యాజమాన్యం వైద్యులు కొర్ర ధనుంజయ నాయక్, నవ్య చింత తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అన్నపూర్ణేశ్వరి ఆలయంలో నెలకొల్పిన శ్రీ దుర్గాదేవి ప్రతిష్ట మండపానికి జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు

## శ్రీశ్రీశ్రీ శంకరానంద స్వామి కి అవార్డును అందించిన స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిసంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని గుడి గుట్ట ఆధ్యాత్మిక క్షేత్రం శ్రీ అన్నపూర్ణేశ్వరి ఆలయంలో నెలకొల్పిన శ్రీ శ్రీ దుర్గాదేవి ప్రతిష్ట మండపానికి జిల్లా స్థాయి ఉత్తమ అవార్డుకు ఎన్నిక.! రాష్ట్రవ్యాప్తంగా శ్రీ దుర్గా దేవి ప్రతిష్ట ఉత్తమ మండపాలకు ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ అందిస్తున్న జిల్లాస్థాయి అవార్డుకు ఆధ్యాత్మిక కేంద్రం శ్రీ అన్నపూర్ణేశ్వరి ఆలయంలో నెలకొల్పిన శ్రీ శ్రీ దుర్గా మాత ప్రతిష్ట మండపానికి అవార్డు రావడం ఇట్టి అవార్డును స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ చేతుల మీదుగా శ్రీ శ్రీశ్రీ శంకరానంద స్వామి వారికి అందజేశారు. అనంతరం శ్రీశ్రీశ్రీ శంకరానంద స్వామి స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ శంకరనంద స్వామి మాట్లాడుతూ నేటి సమాజంలో యువత ఆధ్యాత్మిక మార్గంలో నడవాలని ఆలోచనతో ప్రతి సంవత్సరం ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా దేవి ప్రతిష్ట మండపాలకు అవార్డులు ఇవ్వడం ఎంతో సంతోషమని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ బిక్షం, పాలకూరల శ్రీనివాస్ గౌడ్, బొమ్మ గోని రమేష్ గౌడ్, ఆధ్యాత్మిక క్షేత్రం అన్నపూర్ణే శ్వరి ఆలయ సిబ్బంది, శ్రీ దుర్గా మాత ప్రతిష్ట నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు





## సబితా ఇంద్రారెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన మహేశ్వరం మండల నాయకులు..

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 03 : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో దసరా శుభాకాంక్షలు తెలిపే కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో మహేశ్వరం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తల తో కలిసి మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి ని జిల్లెల్ గూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి జమ్మి ఆకు "బంగారం"లి ఇచ్చి దసరా శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగినది. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి అందర్నీ అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తూ మీరందరూ రాజకీయంగా ఆర్థికంగా, సామాజికముగా మరింత ఎత్తుకు ఎదగాలని ఆశీర్వదించారు.సబితా ఇంద్రా రెడ్డి కి దసరా శుభాకాంక్షలు తెలిపిన వారి లో మహేశ్వరం మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు..

# చామలపల్లి గ్రామసగర సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక.

## అధ్యక్షుడిగా నేర్లకంటి యాదయ్య సాగర్ - ప్రధాన కార్యదర్శిగా గోల్లూరి శేఖర్ సాగర్

నల్లగొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి నల్లగొండ జిల్లా చండూర్ మండలం చామలపల్లి గ్రామంలో నల్లగొండ జిల్లా సగర సంఘం ఆధ్వర్యంలో చామలపల్లి గ్రామ సగర సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నల్లగొండ జిల్లా సగర సంఘం అధ్యక్షుడు నేర్లకంటి రవికుమార్ సాగర్,ప్రధాన కార్యదర్శి బల్గూరి కరుణాకర్ సాగర్, నల్లగొండ జిల్లా మాజీ కోశాధికారి నేర్లకంటి దయాసాగర్, గార్ల ఆధ్వర్యంలో ఇట్టి కమిటీని ఎన్నుకున్నారు,చామలపల్లి గ్రామ సంఘం నూతన అధ్యక్షుడిగా నేర్లకంటి యాదయ్య సాగర్,ఉపాధ్యక్షుడుగా రాసాల మల్లయ్య సాగర్, ప్రధాన కార్యదర్శిగా,గొల్లూరి శేఖర్ సాగర్,కోశాధికారిగా నేర్లకంటి రవి సాగర్ లను ఎన్నుకోవడం జరిగింది..ఇట్టి కార్యక్రమంలో చామలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ నేర్లకంటి యాదయ్య సాగర్, చామలపల్లి గ్రామ సగర సంఘం మాజీ అధ్యక్షుడు నేర్లకంటి శంకరయ్య సాగర్,నేర్లకంటి గోపాల్ సాగర్,గోల్లూరు వెంకటేశం సాగర్,శ్రీను సాగర్,మర్రి శంకర్ సాగర్,యాదయ్య సాగర్,నేర్లకంటి ఆంజనేయులు సాగర్ నేర్లకంటి యాలాద్రి సాగర్,పాండరయ్య సగర,ముత్తయ్య, వెంకటయ్య సగర,నేర్లకంటి లక్ష్మయ్య సాగర్,నరేష్ సాగర్,గంట లక్ష్మన్ సాగర్,వెంకటేశ్ సాగర్,గ్రామ సగర పెద్దలు పెద్ద



ఎత్తున పాల్గొని ఇట్టి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది..

## జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా కప్పాటి పాండురంగా రెడ్డి



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 03 : దసరా పండుగను పురస్కరించుకుని రాష్ట్ర జాగృతి అధినేత్రి అధ్యక్షురాలు కవిత జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా కప్పాటి పాండురంగా రెడ్డిని నియమించారు ఈ సందర్భంగా కవితవ మాట్లాడుతూ జాగృతి యొక్క లక్ష్యం సామాజిక తెలంగాణను సాధించడం, ముఖ్యంగా సామాజిక న్యాయం, సమానత్వం, మరియు అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని పెంపొందించడం. రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక అసమానతలను తగ్గించి, అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పోయే వ్యవస్థను నిర్మించడం జాగ్రత్తి యొక్క లక్ష్యమని తెలంగాణ సాధన కోసం అందరం ఐక్యంగా పోరాడి విజయం సాధించామని, ఇప్పుడు సామాజిక తెలంగాణ కోసం పని చేయాలని ఈ సందర్భంగా ఉద్యమకారుడు పాండురంగా రెడ్డిని ఉద్దేశించి అన్నారు. అనంతరం పాండురంగా రెడ్డి మాట్లాడుతూ ఆత్మ గౌరవంతో కూడిన తెలంగాణకొసం సదినేత్రి కవితమ్మ అదేశించిన విదంగా రాష్ట్రంలో పేదల వైపు వుండి పోరాటం చేస్తూ సామాజిక తెలంగాణ ఏరాటే లక్ష్యంగా అధినేత్రి అదేశం మేరకు క్రమశిక్షణకు కట్టుబడి పనిచేస్తామని అన్నారు.




## దీక్షా భూమి ని దర్శించుకున్న స్వేరోస్ నాయకులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 3....

దీక్షా భూమిని స్వేరోస్ నగర కార్యదర్శి కుమార్ షాను , మహారాష్ట్ర నాగపూర్ లోని దీక్ష భూమికి దర్శించుకున్నారు.హైదరాబాద్ నగరానికి చెందిన స్వేరోస్ నాయకులు, అంబేద్కర్ వాదులు , 1956 లో బోధిసత్వ ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ భీఆర్ అంబేద్కర్ దశమి రోజున బౌద్ధ మతం స్వీకరించిన సందర్భంగా ప్రతి ఏటా అశోక విజయదశమి సందర్భంగా దీక్ష భూమిని దర్శించు కుంటారు. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ వాదులు విటల్ రావు, యాదగిరి పలువురు పాల్గొన్నారు.

## సబితా ఇంద్రారెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన అర్కల కామేష్ రెడ్డి



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 03 : దసరా శుభాకాంక్షలు తెలిపే కార్యక్రమంలో భాగంగా జిల్లెల్ గుడా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యులు పి.సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి దసరా శుభాకాంక్షలు తెలిపిన మీర్పేట్ మున్సిపాలిటీ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి



## మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి దంపతులకు పండుగ శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 3 ....దసరా పండుగ సందర్భంగా జిహెచ్ఎంసి మాజీ మేయర్ బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ కార్తీక రెడ్డి, బండ చంద్ర రెడ్డిని జిల్లా కార్యదర్శి మలికంటి వీరన్న, ఆయన సతీమణి రమాదేవి, మణికంఠ, రజక సెల్ రాష్ట్ర నాయకులు కొన్నే సంపత్, లడ్డు, చింటూ కలిశారు.



## భవాని దీక్ష పరులు మాల విరమణ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 3

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో శుక్రవారం రోజున శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో అంగడి భువనేశ్వర్ ఆధ్వర్యంలో భవాని దీక్షపరులు మాలవిరమణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు అంగడి భువనేశ్వర్ మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే కాని మనిషికి అహంకారం, అమ్మ తలుచుకుంటే పైన ఉన్నవాన్ని కిందికి దించుతది, కింద ఉన్నవాన్ని పైన నిలబెడుతది అని, అలాగే భవాని దీక్షాపరులు 11 రోజులు నియమ నిష్ఠలతో ఉండి అమ్మవారి మంత్రాన్ని జపిస్తూ ఉన్నారని అని అన్నారు. ఈ కార్యక్రమంలో భవాని దీక్షపరులు పాల్గొన్నారు.



## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ఘనంగా కుంకుమ పూజలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 3

జగిత్యాల పట్టణ%శీ% చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో తేదీ: 03.10.2025, ఆశ్వీయుజ మాసం, శుక్ల పక్షం, శుక్రవారం సర్వఏకాదశి పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్థోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఓడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించడం జరిగినది. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు వొడ్నాల లత, వడ్లగట్ట స్వాతి, గంగమ్మ, అర్చకులు నరేష్, తదితరులు పాల్గొన్నారు.





## సంస్థాన్ కుమ్మరి వీధి లో అమ్మవారి శోభయాత్ర పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి విజయలక్ష్మి

సంస్థాన్ నారాయణపురం అక్టోబర్03 ( వార్త మిర్రర్): మండల కేంద్రంలో కుమ్మరి వీధిలో అన్నపూర్ణేశ్వరి కమిటీ ఆధ్వర్యంలో పదకొండు రోజులు ఎంతో నిష్టగా పూజలు అందుకుంటున్నటువంటి దుర్గామాత ఈరోజు నిమజ్జనానికై బయలుదేరుతున్నారు. ఈ కార్యక్రమానికి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన లిమండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి అనంతరం శాలువాతో సత్కరించి అమ్మవారి చీరను అందించిన కమిటీ సభ్యులుఅందజేశారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు శంకర్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, చిలివేరు రమేష్ అన్నపూర్ణేశ్వరి కమిటీ సభ్యులు భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



## చిలకలగూడ లో గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన వల్లారపు టిడిపి ఇన్చార్జ్ శ్రీనివాస్ కుమార్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 3 .... చిలకలగూడలో టిడిపి సీతఫల్మండి డివిజన్ అధ్యక్షులు జివి కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన గాంధీ జయంతి కార్యక్రమంలో టిడిపి సికింద్రాబాద్ ఇంచార్జి వల్లారపు శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పరిటాల విజయ్ కుమార్, రాహుల్, రూపేష్, రజాక్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

సంస్థాన్ నారాయణపూర్ అక్టోబర్ 02( వార్త మిర్రర్ ) నారాయణపురం మండల కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి ఉత్సవాలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనముగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. శాంతి దూత అహింసావాది అయిన మహాత్మా గాంధీ గొప్ప మహానీయుడిని సందర్భంగా కొన్ని యాడారు. భారతదేశానికి స్వతంత్రం తేవటములు మహాత్మా గాంధీ గొప్ప భూమిక పోషించి భారత సమాజానికి బానిస సంకెళ్ల నుంచి విముక్తి కల్పించి స్వతంత్రం కోసం పోరాడిన గొప్ప మహనీయుడు అని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ చెప్పారు .గాంధీ తాత విగ్రహానికి పూలమాలలు వేసి ఇవాళ అర్పిస్తూ స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎండి అక్బర్ అలీమండల కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి. మాజీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాచకొండ రమేష్ బాబు మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్.గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి.మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు చిలువేరు కృష్ణ బీసీ సెల్ మండల అధ్యక్షులు రత్తపల్లి యాదయ్య మాజీ వార్డ్ మెంబర్లు ఉప్పరగొని యాదయ్య జక్క నాగభూషణం గుడిగంటి రాజు గౌడ్ సింగం కృష్ణ ఏపూరి శివయ్య పాల్గొన్నారు.